News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :114 | ఖమ్మం | గురువారం, జూన్ 4, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్



- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- సదస్సులో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడికి ఆహ్వానం
- సానుకూలంగా స్పందించిన మషాటిలే
- భారత్, దక్షిణాఫ్రికాల మధ్య చారిత్రక బంధం ఉందని వ్యాఖ్య

హైదరాబాద్:

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026 కార్యక్రమాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనాలంటూ దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు ఆ దేశ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. సీఎం ఆహ్వానంపై మషాటిలే సానుకూలంగా స్పందించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో పాల్ మషాటిలే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రతినిధుల బృందంతో సీఎం సమావేశమయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య పర్యాటకం, పరిశ్రమలు, పెట్టుబడుల విషయంలో పరస్పర సహకారంపై చర్చించారు. గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్ 2025'భారీ విజయాన్ని సాధించిందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు, దౌత్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు పాల్గొనడంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయని సీఎం గుర్తు చేశారు. ఐటీ, ఫార్మా, రక్షణ, ఏరోస్పేస్ వంటి రంగాలకు అవసరమైన నిపుణులైన మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే విధంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. ఫారరీచ్యన్ 500 కంపెనీలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను (జీసీసీలు) హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉండడంతో మధ్యప్రాచ్య, ఇతర అనేక దేశాల నుంచి వైద్యం కోసం హైదరాబాద్‌కు వివరాలు 2లో..



## విద్యార్థులకు గుడ్‌న్యూస్

- వాళ్లందరికీ రూ.10 లక్షలు
- తొలి కేబినెట్‌లో సీఎం సంచలన నిర్ణయాలు!
- డీకే శివకుమార్ నాయకత్వంలో తొలి మంత్రివర్గ సమావేశం
- కీలక ప్రకటనలు చేసిన కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్!

## సభ పెట్టుకోవడం అనేది నా హక్కు దాన్ని కాదనకూడదు



- తెలంగాణ నేతల వ్యాఖ్యలపై స్పందించిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్
- రాష్ట్ర విభజనకు నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదని మరోసారి స్పష్టం
- తెలంగాణ, తమిళనాడులో ప్రాంతీయ భావం ఉందని వెల్లడి
- సభకు అనుమతి ఇవ్వడం చిన్న విషయం

హైదరాబాద్

తెలంగాణ భూమి పుత్రుల జాగీరేనని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ మంగళవారం హైదరాబాద్?లోని తన నివాసంలో జరిగిన సభ గురించి స్పందించారు. ఈ 12 ఏళ్లలో అనేకమంది ఏపీ కాంట్రాక్టర్లు తెలంగాణలో పని చేశారన్న పవన్ కల్యాణ్ఈ 12 ఏళ్లలో అనేకమంది తెలంగాణ కాంట్రాక్టర్లు ఏపీలో పని చేశారని తెలిపారు. తన సభకు అనుమతి ఇవ్వడం చిన్న విషయమని, ఇస్తే గొడవే వచ్చేది కాదని అన్నారు. హైదరాబాద్‌లో తనకు ఇల్లు ఉందని, అక్కడ ఉండటం సాధారణమని పేర్కొన్నారు. సభ పెట్టుకోవడం అనేది తన హక్కు అని దాన్ని వివరాలు 2లో..

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం.



- ఆదివాసీల హక్కులను హరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ యత్నిస్తున్నాయ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు గిరిజనుల పట్ల వ్యతిరేక మనస్తత్వం ఉంది
- గిరిజనుల ప్రాణాధారమైన జల్, జంగల్, జమీన్ హక్కులను హరిచేందుకు ఆ రెండు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు




## 'సెక్షన్ 301' విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

- అమెరికా టారిఫ్‌ల ప్రతిపాదనల వేళ భారత్
- వెట్టిచాకిరి నిర్మూలనలో విఫలమైన 60 దేశాలపై అదనపు సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదన
- దీనిపై స్పందించిన భారత్
- సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నామని వెల్లడి

# నిధుల 'బాట'.. ఖర్చుపై కొట్లాట

- తెలంగాణ జాతీయ రహదారుల విస్తరణకు రూ.7,597.16 కోట్లు కేటాయింపు
- ఆర్మూర్--జగిత్యాల--మంచిర్యాల, జగిత్యాల-కరీంనగర్ మార్గాల అభివృద్ధి
- కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం
- రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఇప్పటికే పేర్కొన్న రైల్వే
- రైల్వేనే చూసుకోవాలని తేల్చి చెప్పేందుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం





న్యూఢిల్లీ

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్మూర్--జగిత్యాల--మంచిర్యాల (ఎన్ హెచ్--63), జగిత్యాల--కరీంనగర్ (ఎన్‌హెచ్--563) జాతీయ రహదారులను నాలుగు లేన్లుగా విస్తరించే భారీ ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మొత్తం 190.76 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ రహదారుల విస్తరణ ప్రాజెక్టు వివరాలు 2లో..

## విమానయాన రంగానికి ప్యాకేజీ

- రహదారులకు భారీగా నిధులు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- రవాణా రంగం బలోపేతానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 24,249 కోట్ల పెట్టుబడితో 4 ప్రధాన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



# నిధుల 'బాట'.. ఖర్చుపై కొట్లాట



-మొదటిపేజీ తరువాయి

కోసం కేంద్రం రూ.7,597.16 కోట్లను కేటాయించింది. నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల మీదుగా వెళ్లే ఈ రహదారుల విస్తరణతో ఆయా మార్గాల్లో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ముఖ్యంగా జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రద్దీని నివారించేందుకు ఈ ప్రాజెక్టులో భాగంగా కొత్తగా బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు. అంక్సాపూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, లక్సెట్టిపేట, మంచిర్యాల, పోతారం, గంగాధర తదితర ప్రాంతాల్లో బైపాస్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఓపెన్ టోలింగ్ విధానం(టోల్‌బూత్‌ల వద్ద వాహనాలు ఆగకుండా, నేరుగా హైవే వేగంతో ప్రయాణించడానికి అనుమతించే ఆధునిక ఎలక్ట్రానిక్ వ్యవస్థ)తో వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా ఈ నాలుగు లేన్ల మార్గాన్ని డిజైన్ చేశారు. రహదారుల విస్తరణ పూర్తయితే ఆర్మూర్ నుంచి మంచిర్యాల మధ్య సుమారు గంటన్నర ప్రయాణ సమయం ఆదా కానుంది. జగిత్యాల నుంచి కరీంనగర్ మధ్య 45 నిమిషాల ప్రయాణ సమయం కలసిరానుంది. ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు సురక్షితమైన, వేగవంతమైన కనెక్టివిటీ లభించనుంది.

భూసేకరణ ఖర్చు అంటేనే రాష్ట్ర ప్రభుత్వం బెంబేలెత్తాల్సి వస్తోంది. భూసేకరణ ప్రక్రియే చాలా క్లిష్టమైంది కావటంతో దాన్ని కొలిక్కి తేవటం పెద్ద సవాలుగా ఉంటే, దాని వ్యయాన్ని భరించాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం--రైల్వే మధ్య రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు వివాదం నెలకొంటోంది. రీజినల్ రింగురోడ్డుకు అనుసంధానంగా రింగు రైలు ప్రాజెక్టును చేపట్టాలని రైల్వే శాఖ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సమ్మతించటంతో ఆ ప్రాజెక్టు ముందడుగేసింది. ఇక్కడే ఇప్పుడు పేచీ నెలకొనే పరిస్థితి కనిపిస్తోంది. భూసేకరణకు సంబంధించి ఇప్పుడు కసరత్తు ప్రారంభించాల్సి ఉంది. దీంతో భూసేకరణ బాధ్యత మీదంటే మీదే అన్నది తెరమీదకు వస్తోంది. రీజినల్ రింగురోడ్డును ఆనుకొని రైల్వే లైన్ నిర్మించాలన్నది ఆలోచన. ఇప్పటికే రీజినల్ రింగురోడ్డుకు 100 మీటర్ల వెడల్పుతో ఉత్తర భాగానికి అలైన్‌మెంట్ ఖరారైంది.

దక్షిణ భాగానికి ఇంకా కొలిక్కి రాలేదు. ఉత్తర భాగానికి అనుమతి ఇచ్చే సమయంలో, ఖర్చు తగ్గించుకునే చర్యల్లో భాగంగా రోడ్డును 90 మీటర్ల వెడల్పునకే పరిమితం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఆ మిగిలిన 10 మీటర్ల వెడల్పు భాగానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని సూచించింది. అప్పుడు ఆ పది మీటర్ల వెడల్పు భాగానికి పూర్తి భూసేకరణ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. దీంతో దీన్ని తీసుకోవాలా వద్దా అని తటపటాయిస్తున్న తరుణంలో, రింగు రైలు భూసేకరణ అంశం తెరమీదకు వచ్చింది. రింగురైలుకు అవసరమైన 35 మీటర్లు/ 40 మీటర్ల వెడల్పుతో ఉండే అలైన్‌మెంట్ భూసేకరణ వ్యయం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని రైల్వే శాఖ పేర్కొంటోంది. అలా కాదు, మొత్తం భూసేకరణ వ్యయాన్ని రైల్వేనే భరించాలని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది. ఈ నెలాఖరుకు డీపీఆర్ సిద్ధమవుతున్నందున, దీనిపై ఓ ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వం--రైల్వే మధ్య పేచీకి కారణమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.


**'రింగు'కు ఆనుకునా.. దూరంగానా..**

రీజినల్ రింగురోడ్డును ఆనుకునే రింగు రైలు ప్రాజెక్టుకు భూసేకరణ చేయాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం--ఎన్‌హెచ్‌ఏఐ--రైల్వే సంయుక్త సమావేశంలో ప్రాథమికంగా నిర్ణయించారు. కానీ, ఇప్పుడు దానిమీద మళ్లీ పునరాలోచించాలని భావిస్తున్నారు. రింగురోడ్డు మలుపులు--రైల్వే లైను మలుపులు--గ్రేడియంట్‌లో చాలా తేడా ఉంటుంది. రైల్వేలైన్ క్రాసింగ్ రెండు కి.మీ. ముందునుంచే మొదలవుతుంది. దీంతో రోడ్డు--రైలు లైను మధ్య సమన్వయం సాధ్యం కాదు. సాంకేతికంగా సమస్యలు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో దూరదూరంగానే నిర్మించాల్సి ఉంటుందన్న నిపుణుల సూచన మేరకు అలైన్‌మెంట్‌లో మార్పుచేర్పుల అంశాన్ని పరిశీలిస్తున్నారు. పక్కపక్కనే నిర్మించినా, దూరంగా నిర్మించినా, భూసేకరణ అనేది పెద్ద సవాల్‌గా మారనుంది.

ఇప్పటికే రింగురోడ్డుకు భూములు ఇచ్చిన రైతులు మళ్లీ రింగురైలుకు భూములు ఇచ్చేందుకు ససేమిరా అనే అవకాశమే ఎక్కువగా ఉంది. యాదాద్రి తదితర ప్రాంతాల్లో జాతీయ రహదారి విస్తరణకు, ఇతర సాగునీటి ప్రాజెక్టు కాలువలకు ఇప్పటికే రెండుమూడు పర్యాయాలు భూములు ఇచ్చిన రైతులు, రీజినల్ రింగురోడ్డుకు ఇచ్చేందుకు ససేమిరా అని కోర్టుల్లో కేసులు వేశారు. ఆయా ప్రాంతాల్లో మళ్లీ రింగురైలుకు భూములు ఇచ్చేందుకు వారు సహకరించే వీలు లేదు. ఇటు రోడ్డు--అటు రైల్వే లైను మధ్యలో ఉండే భూములకు విలువ తగ్గిపోతుంది. దీన్ని కూడా ఆయా రైతులు వ్యతిరేకించే అవకాశముంది. వెరసి ఈ ప్రాజెక్టు విషయంలో తీవ్ర అయోమయం నెలకొంది.

# భూముల ధరలు పెంచిన ప్రభుత్వం

# జూన్ 5 నుంచి అమలు



రాష్ట్ర ప్రభుత్వం భూముల ధరలు పెంచింది. ఈ నిర్ణయం ఈనెల 5 నుంచి అమల్లోకి వస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. హేతుబద్ధంగా, శాస్త్రీయంగా క్షేత్రస్థాయి అధ్యయనం తర్వాతే భూముల కొత్త విలువలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక మేరకు విస్తృత అధ్యయనం చేశామని వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అశాస్త్రీయ పద్ధతుల్లో 2021, 22 సంవత్సరాలల్లో కేవలం 6 నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూముల ధరలను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచిందని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు.

**సీఎం ఆలోచనతో నిర్ణయం**

రాష్ట్రంలో భూముల విలువల సవరణను శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల విశ్లేషణ ఆధారంగా కొత్త విలువలను నిర్ణయించామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

**స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నిర్ణయం**

భూ లావాదేవీల విషయంలో అనేక సమస్యలు ఏర్పుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని ఈ సమస్యల పరిష్కరానికే రాష్ట్రవ్యాప్తంగా పునర్విమర్శ చేపట్టామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రాష్ట్రంలోని 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువల సమీక్ష నిర్వహించామని అన్నారు. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేశాయని తెలిపారు.

**ఆ ప్రాంతాల్లో ఎలాంటి పెంపు లేదు**

అభివృద్ధి సామర్థ్యం, భూముల డిమాండ్, వేలాలు, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నామని ఆయన చెప్పారు. ఓఆర్‌ఆర్, ఆర్‌ఆర్‌ఆర్ కొత్త రహదారులు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఫ్లాట్ల విషయంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు కొన్ని ప్రాంతాల్లో అన్ని అంతస్తులకు ఒకే రేటు అమలు చేశామని అన్నారు. ఇప్పటికే అధిక మార్కెట్ విలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి పెంపు ప్రతిపాదన లేదని వివరించారు.

ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని రేట్లు ఖరారు : హెచ్‌ఎండీఏ, సీయూఆర్‌ఈ పరిధి, ఇతర ప్రాంతాలకు కనీస ప్రాథమిక మార్కెట్ రేట్లు నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస రేట్లు ఖరారు చేశామని వెల్లడించారు. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు సవరించకపోవడంతో కొత్త రేట్ల అవసరం ఏర్పడిందన్నారు. నిర్మాణ సామగ్రి ధరలు, కార్మికుల వేతనాల పెరుగుదలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆర్‌సీసీ, నాన్-ఆర్‌సీసీ నిర్మాణాల రేట్లను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సవరించామని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకతతో ఈ సవరణలు చేపట్టామని అన్నారు. దీని ద్వారా భూ లావాదేవీలలో పారదర్శకత పెరగడంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా వృద్ధి చెందుతుందని వెల్లడించారు.

**బీఆర్‌ఎస్‌పై విమర్శల వర్షం**

ఈ భూముల విలువల సవరణలో భాగంగా ప్రాంతాల వారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ విలువల మధ్య వ్యత్యాసాలను పరిశీలించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం శాస్త్రీయ అధ్యయనం లేకుండా భూముల ధరలను పెంచిందని విమర్శించారు. 2021-22లో ఆరు నెలల వ్యవధిలో రెండు సార్లు భూముల విలువలు పెంచారని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలను 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. గత ప్రభుత్వ సవరణల్లో కొన్ని చోట్ల మార్కెట్ ధరల కంటే తక్కువ, మరికొన్ని చోట్ల ఎక్కువగా విలువలను నిర్ణయించారని చెప్పుకొచ్చారు.

## రాష్ట్రంలో 2 రోజులపాటు భారీ వర్షాలు



తెలంగాణ రాష్ట్రంలో ఇవాళ, రేపు పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ ప్రకటించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో ఇవాళ రేపు ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు**

ఉమ్మడి ఆదిలాబాద్ పాటు కుమురంభీం ఆసిఫాబాద్?, నిర్మల్?, మంచిర్యాల, నిజామాబాద్?, జగిత్యాల, కరీంనగర్?, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ములుగు, జయశంకర్? భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, హనుమకొండ, వరంగల్? జిల్లాలకు ఆరెంజ్? అలర్ట్ హెచ్చరికలు? ?జారీ చేసింది. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్?తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీస్తాయని హెచ్చరించింది. రేపు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ తో పాటు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నిజామాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు, ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

**ఆ రెండు రాష్ట్రాలను నైరుతి రుతుపవనాలు తాకే అవకాశాలు**

గురువారానికి కేరళ, తమిళనాడులను నైరుతి రుతుపవనాలు తాకే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. మంగళవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలో 7.9 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఈ జిల్లాలోని తల్లాడలో 6 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట 4 సెం.మీ, దమ్మపేట 3 సెం.మీ, ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 1.7 సెం.మీ వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మిగతా 27 జిల్లాలో 40.2 - 44.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సభ పెట్టుకోవడం అనేది నా హక్కు దాన్ని కాదనకూడదు

-మొదటిపేజీ తరువాయి

కాదనకూడదని తెలిపారు. రాష్ట్ర విభజనకు నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదని మరోసారి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రాంతీయ విద్వేషాలు రగల్చడం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మంచిది కాదని, కాంగ్రెస్ అగ్రనేతలు దేశ సమగ్రత గురించి మాట్లాడాలని హితవు పలికారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ఏం నేర్చుకున్నారని ప్రశ్నించారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారు ప్రజలకు ఏం సందేశం ఇస్తారని నిలదీశారు. తెలంగాణ, తమిళనాడులో ప్రాంతీయ భావం ఉందని, ఏపీ ప్రజల్లో ఉన్న ఉప ప్రాంతీయవాదం సరికాదని వెల్లడించారు.

**తెలంగాణ జాగీరే**

తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ తనకు సోదరుడితో సమానమన్న పవన్ కల్యాణ్ కేటీఆర్ ఏమన్నారో తాను వినలేదని తెలిపారు. తనకు తెలిసి కేటీఆర్ తప్పుగా మాట్లాడరని, తాము కలిసినప్పుడు ఈ అంశంపై సరదాగా మాట్లాడుకుంటామని అన్నారు. తెలంగాణ భూమి పుత్రుల జాగీరే అని స్పష్టం చేశారు.

"నా సభకు అనుమతి ఇవ్వడం చిన్న విషయం ఇస్తే గొడవే వచ్చేది కాదు. హైదరాబాద్‌లో నాకు ఇల్లు ఉంది. అక్కడ ఉండటం సాధారణం. సభ పెట్టుకోవడం అనేది నా హక్కు దాన్ని కాదనకూడదు. రాష్ట్ర విభజనకు నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదు ప్రాంతీయ విద్వేషాలు రగల్చడం రాహుల్‌గాంధీకి మంచిది కాదు. కాంగ్రెస్ అగ్రనేతలు దేశ సమగ్రత గురించి మాట్లాడాలి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ఏం నేర్చుకున్నారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారు ప్రజలకు ఏం సందేశం ఇస్తారు?. తెలంగాణ, తమిళనాడులో ప్రాంతీయ భావం ఉంది. ఏపీ ప్రజల్లో ఉన్న ఉప ప్రాంతీయవాదం సరికాదు"

తెలంగాణకు ఓ నినాదం, భావోద్వేగం ఉన్నాయి : పొట్టి శ్రీరాములు త్యాగం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దారితీసిందని గుర్తు చేశారు. మహానాయకులను కులచట్రాల్లో బిగించడం రాజకీయాల్లో అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు బలిదానం కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు ఉనికి ఏర్పడిందని, తెలంగాణకు ఓ నినాదం, భావోద్వేగం ఉన్నాయని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో నా ఆంధ్ర అన్న భావోద్వేగం లేదని తెలిపారు. 1998 నుంచి 2004 వరకూ రాజకీయాల్లో కులదూషణలు ఎక్కువయ్యాయని, ఏపీలో వైఎస్సార్సీపీ వచ్చాక కులదూషణలు మరీ ఎక్కువయ్యాయని అసహనం వ్యక్తం చేశారు.

**జనసేన తరఫున సేనాగళం ఏర్పాటు**

జనసేన మూలసిద్ధాంతాల్లో కులాల ఐక్యత ఒకటి అని గుర్తు చేశారు. కులదూషణ వైఖరి ఇలాగే పెరిగితే పరిపాలన కూడా కష్టమవుతుందని అన్నారు. అధికారం కోల్పోయాక వైఎస్సార్సీపీ మరీ బరితెగించిందని, కులదూషణ వైఖరికి చరమగీతం పాడాలని జనసేన నిర్ణయించిందని స్పష్టం చేశారు. కొందరు ఇష్టారాజ్యంగా తిట్టేసి కులాల ముసుగులో దాక్కుంటున్నారని, జనసేన తరఫున సేనాగళం ఏర్పాటు చేశామని వెల్లడించారు.

## డిసెంబర్‌లో గ్లోబల్ సమ్మిట్

-మొదటిపేజీ తరువాయి

వస్తున్నారని రేవంత్ తెలిపారు. నగరాన్ని ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో దక్షిణాఫ్రికాతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో 30 వేల ఎకరాల్లో పర్యావరణ హితంగా, నెట్ జీరో టెక్నాలజీతో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. భవిష్యత్ పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, పరిశోధనలకు ఇది కేంద్రంగా మారుతుందని వివరించారు.

**పెట్టుబడులకు అనుకూలం: మంత్రి శ్రీధర్‌బాబు**

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతుల వ్యవస్థ కలిగిన రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల పరిస్థితులున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు చెప్పారు. బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు.

**రెండు దేశాలదీ చారిత్రక బంధం: పాల్ మషాటిలే**

వచ్చే డిసెంబర్‌లో జరిగే సమ్మిట్--2026కు తమ దేశ ప్రతినిధుల బృందంతో కలిసి పాల్గొంటామని మషాటిలే తెలిపారు. ఈ సదస్సుతో ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు బలోపేతమవుతాయని అభిప్రాయపడ్డారు. భారతదేశం, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని, దశాబ్దాలుగా బలమైన సాంస్కృతిక సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని, భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమావేశంలో దక్షిణాఫ్రికా అంతర్జాతీయ సంబంధాల ఉప మంత్రి మొరాకాతో పాటు పలువురు మంత్రులు, దక్షిణాఫ్రికాలో భారత రాయబారి ఎ.సూక్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిగ్నల్స్ వద్ద ఇంజిన్ ఆపేస్తే సరి

## 25 శాతానికి పైగా కాలుష్యాన్ని తగ్గించినట్లే!

రోజురోజుకూ పెరుగుతున్న వాహనాలు వాయుకాలుష్యానికి కారణంగా నిలుస్తున్నాయి. హైదరాబాద్? మహానగరంలో రోజుకు సుమారు 1500 నుంచి 2 వేల వరకు కొత్త వాహనాలు రోడ్డెక్కుతుంటాయి. మూడు జిల్లాల్లో మొత్తం దాదాపు 90 లక్షల వాహనాలు ఉన్నాయని ఆర్టీఏ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాజధాని నగరంలో రోజు రోజుకూ వాహనాల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ రద్దీ పెరుగుతూ వస్తోంది. దీనికి తగ్గట్టుగానే కాలుష్య ఉద్గారాలూ పెరుగుతున్నాయి. నగరంలో రద్దీ ప్రదేశాల్లోని కూడళ్ల వద్ద సిగ్నల్? కారణంగా వాహనాలను నిలపాల్సి వస్తుంది. ఇక్కడ అనేక మంది వాహనాలు ఇంజిన్ ఆఫ్ చేయకుండా అధిక సమయం ఉంటున్నారు. ట్రాఫిక్ వల్ల ప్రయాణించే సమయమూ పెరుగుతోంది. ఇలా అనేక కారణాల వలన ఉద్గారాలస్థాయి మరింతగా పెరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా అవుటర్ పరిధిలో రోజుకు 4097 కేజీలు, గ్రేటర్ పరిధిలో 3035 కేజీల ఉద్గారాలు వెలువడుతున్నాయి. ఈ విషయాలను 'సోర్స్ ఆఫ్ ఆపోర్షన్‌మెంట్ స్టడీ, ఎమిషన్ ఇన్వెంటరీ అండ్ క్యారియింగ్ కెపాసిటీ ఫర్ హైదరాబాద్ సిటీ' అధ్యయనం వెల్లడించింది.

**ఈ నియమాలు పాటిస్తే కాస్త ఉపశమనం**

ట్రాఫిక్ కూడళ్లలో సిగ్నళ్ల వద్ద వేచి ఉండాల్సిన సమయం 10 నుంచి 15 సెకన్ల కంటే అధికంగా ఉంటే తక్షణమే ఇంజిన్?ను ఆఫ్ చేయాలి. మల్టీడ్రైవ్ మోడ్స్ ఉన్న కార్లలో ఎకోమోడ్‌ను ఉపయోగించాలి. దీంతో ఇంధన వినియోగం చాలా వరకు తగ్గుతుంది. కొత్త మోడల్? బైక్‌లు, కార్లలో ఐడిల్ స్టార్ట్- స్టాప్ ఫీచర్ ఉంటుంది. వీటిని ఎప్పుడూ ఆన్‌లో ఉంచాలి. వాహనం ఆగగానే ఇది స్వయంగా ఇంజిన్‌ను ఆఫ్ చేస్తుంది.

**25 శాతానికి పైగా కాలుష్యం ఇక్కడే**

హైదరాబాద్?లోని సాధారణ ప్రదేశాలతో పోల్చితే ఒక్కో సిగ్నల్ ప్రాంతం వద్ద 25 శాతానికి పైగా కాలుష్యం వెలువడుతోంది. ఇలా రోజుకు 1500 టన్నుల ఉద్గారాలు పోగవుతున్నాయి. అనవసరంగా ఇంజిన్ ఆన్‌లోనే ఉంచడంతో హైడ్రోకార్బన్లు, కార్బన్ డయాక్సైడ్, సీసం వంటి ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు గాలిలో కలుస్తున్నాయి. ఈ గాలి పీల్చడంతో క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు వంటి రోగాల బారి పడే ప్రమాదం పొంచి ఉంది.

**ప్రధాన కూడళ్లలో 3 నిమిషాల సమయం**

గ్రేటర్ పరిధిలో దాదాపు 1400 పైగా జంక్షన్లు ఉన్నాయి. వాటిలో 30 సెకన్ల కంటే ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. నగరంలోని ప్రధాన కూడళ్లలో అయితే ఏకంగా 2 నుంచి 3 నిమిషాల సమయం పడుతోంది. ఇలా ఒక్క సిగ్నల్ వద్ద రోడ్డుకు నలువైపులా 300కి పైగా వాహనాలు నిలుస్తున్నాయి. ఒక్కో వాహనం 40 పీపీఎం చొప్పున కార్బన్ డయాక్సైడ్ వాయువును విడుదల చేస్తున్నాయి. వాయుకాలుష్యానికి కారణమవుతున్నాయి. ఇలాంటి సమస్యలను తగ్గించుకునేందుకు ప్రభుత్వం పలు సూచనలు చేసింది. వాహనాలు అధిక సంఖ్యలో తిరగటంతో వాయు కాలుష్యంతో పాటు ట్రాఫిక్?కూ అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా హైటెక్? సిటీ, మాదాపూర్?, ఫైనాన్షియల్? డిస్ట్రిక్ట్, కొండాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా హైటెక్? సిటీ, సైబరాబాద్, గచ్చిబౌలి, మైండ్‌స్పేస్ ప్రాంతాల్లో బైక్ షేరింగ్, కార్ పూలింగ్? లేదా ప్రజారవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, మెట్రో సేవలను వినియోగించి ప్రయాణాలు సాగించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాత సీఎం ఫోటోలు..

| అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు








**సికె న్యూస్ కొత్తగూడ మండల ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల పెగడపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " బడిబాట " కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యం వెలుగుచూసింది.. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పెగడపల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై పాత ముఖ్యమంత్రి ఫోటోలు దర్శనమివ్వడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచార సామగ్రిని ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రస్తుత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, పాత ఫ్లెక్సీలను ఉపయోగించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఇలాంటి ఘటనలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు. కార్యక్రమం నిర్వహణలో సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఈ పరిస్థితికి కారణమై ఉండొచ్చని వారు అంటున్నారు ఈ ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.....

## గుర్రం వెంకటరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

| రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి, సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్న గానుగ బండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ గుర్రం వెంకట రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అని తెలంగాణ రాష్ట్రనీటి పారుదల ఽ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

నాచిరకాల మిత్రుడు, ఆప్తుడు, శ్రేయోభిలాశి వెంకట రెడ్డి మరణం అత్యంత బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిసంతాపం తెలియ జేశారు. వారి సతీమణి గుర్రం జయమ్మ మండల క్రియాశీలకరాజకీయాల్లో పనిచేస్తూ మండల మహిళా అధ్యక్షురాలుగా మండలంలో పార్టీ బలోపిత కొరకు గానుగబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు అందించారు

వారి కుటుంబానికి ఎల్లపుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు

కాంగ్రెస్ పార్టీ కోసం వారు ఎనలేని సేవలు అందించారన్నారు

వ్యక్తిగతంగా తనకు సుధీర్ఘ కాలం పరిచయంలో ఎప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేయడం చూశానన్నారు

వారు విద్యాకమిటి చైర్మన్ గా, ఎంపీటీసీ గా పనిచేశారన్నారు. గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచి గ్రామ, మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి విశేష సేవలు అందించిన మహానుభావుడని, వారి సేవలు మరువలేనివన్నారు గుర్రం వెంకట్ రెడ్డి మరణ వార్త విని సంతాపం తెలియజేసిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్ మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య మంగమ్మ కోటిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు స్థానిక నాయకులు తదితరులు నివాళులర్పించారు

# ప్రచఈవీఎంల గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 03,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ఆర్‌డీఓ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎంల గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీలో గోడౌన్ భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా పరిస్థితులను పరిశీలించారు.

ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించిన కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో సీల్‌ను తెరిపించి గోడౌన్‌లోకి ప్రవేశించారు. అనంతరం ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీ అనంతరం తిరిగి గోడౌన్‌కు సీల్ వేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఈవీఎంల భద్రత విషయంలో అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని సంబంధిత అధికారులు, భద్రతా సిబ్బందికి ఆదేశించారు. అలాగే సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, నిఘా వ్యవస్థను పరిశీలించారు.

తనిఖీ అనంతరం గోడౌన్ తనిఖీ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, బిజెపి జె. మోహన కృష్ణ, టిఆర్ఎస్ అనుదీప్ ఎస్, అమ్ ఆద్మీ పార్టీ రాంబాబు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, అశోక్,భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి.

ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 03,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించడం, గ్రామాలు, వార్డుల స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టడం లక్ష్యంగా గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలాల పరిధిలోని గ్రామాలను నాలుగు క్లస్టర్లుగా, మున్సిపాలిటీల పరిధిలోని వార్డులను కూడా క్లస్టర్లుగా విభజించి ప్రణాళికాబద్ధంగా సభలను నిర్వహించాలని సూచించారు.

గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజలకు వానాకాల సన్నద్ధత, పారిశుధ్య నిర్వహణ, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, చెరువులు మరియు జల వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల నాటకం మరియు సంరక్షణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, వార్డులో పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల భాగస్వామ్యం తో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, పంటల మార్పిడి విధానం, ఎరువుల సమతుల వినియోగం, ఫార్మా రిజిస్ట్రేషన్, వానాకాల సాగుకు సంబంధించిన సూచనలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా జనగణన కార్యక్రమం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని అన్నారు .

విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ, వార్డు సభల్లో విస్తృతంగా వివరించాలని ఆదేశించారు. ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ముందస్తుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

గ్రామ, వార్డు సభలకు ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, సభల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గ్రామ, వార్డు సభలను సమర్థవంతమైన వేదికలుగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

# కరుణాపురంలోని మిల్ హిల్ మిషనరీస్ ఆల్ ఇండియా సుపీరియర్ గా రెవరెండ్ ఫాదర్ గంగవరపు భాస్కర్ ఎన్నిక



**సీకే న్యూస్ జూన్ 3 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** మిల్ హిల్ మిషనరీస్ ఆల్ ఇండియా సుపీరియర్ గా రెవరెండ్ ఫాదర్ గంగవరపు భాస్కర్ మాట్లాడుతూ మన దేశంలో 150 సంవత్సరాలు అనేక ప్రాంతాలలో సేవ చేయడమైనది ప్రస్తుతానికి మన వరంగల్ నగరం, కరుణాపురం, తొర్రూర్, కర్నూల్ ,ఏలూరు, ఆంధ్ర ప్రాంతాలలో లంబాడి పిల్లలకు విద్య, వైద్యం అందిస్తూ అటువంటి ప్రాంతాలలో ఉన్న ప్రజల్ని ప్రోత్సహిస్తూ ఉన్నాము . కరణపురంలో నేను ఆరు సంవత్సరములు సెమినారి డైరెక్టర్ గా సేవలు చేసినాను, నేను మిల్ హిల్ మిషనరీస్ ఆల్ ఇండియాకి సుపీరియర్ గా ఎన్నుకోవడం అయినది.నేను హైదరాబాదు నుండి వేరే చోటుకు వెళ్ళవలసి ఉంది, నన్ను ఇంత గొప్పవాడిగా ఎదిగించిన ఆ దేవాది దేవునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.కరుణాపురంలో నాకు సహాయక గురువుగా లుల్లు నాయక్ ఇన్చార్జ్ గురువుగా చూస్తూ ఉంటాడు ఇతను మంచి సేవా తత్పరుడు, మంచి స్వభావుడు, ఆ దేవాది దేవుడు ఈ ఫాదర్ ను ఆశీర్వదించి సహాయ సహకారాలు అందిస్తాడని ఆశిస్తున్నాను. నాకు దగ్గరగా ఉన్న మిత్రుడు, సోదరుడు గంగారపు అజయ్ మంచి స్వభావం గలవాడు, వాళ్ళ తండ్రి ఆదాం, అమ్మ శాంతమ్మ పేర్ల మీదుగా ఒక మంచి చారిటీని చేపట్టి తన తండ్రిని చనిపోయినప్పటి నుండి ప్రతినెల మూడవ తారీకున అనాధ పిల్లలకు అన్నదానం, వృద్ధులకు వస్త్ర దానము, పిల్లలకు పాఠ్యాంశ పుస్తకాలు, బ్యాగులు ఇస్తున్నారు.తన తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ఏసును వేడుకుంటున్నాను.ఈ కాలంలో తల్లిదండ్రులు ఉండగానే బుక్కెడు బువ్వ ఏ కొడుకు, ఏ కోడలు ,ఈ బిడ్డ పెట్టి సుఖంగా చూసుకునేటువంటి వారు లేరు, తన తండ్రి ఆదామును తలుచుకొని ఇంత మంచి కార్యక్రమం చేయడం ఎంతో ఆనందకరం మీ కుటుంబాన్ని, మీకు ఆయురారోగ్యాలు నిండుగా ఉండాలని ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా అని సంతోషాన్ని వ్యక్తపరిచారు, తదనంతరం అజయ్ మిల్ హిల్ మిషనరీస్ ఆల్ ఇండియా సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ గంగవరపు భాస్కరును ,ఇన్చార్జి గురువు లుల్లు నాయక్ ఇరువురినీ శాలువాలతో సన్మానించినాడు.తదనంతరం కరుణాపురంలోని అనాధాశ్రమంలోని వారందరికీ అన్నదాన కార్యక్రమం చేసి ఆశ్రయము ఇంచార్జ్ రెవరెండ్ ఫాదర్ సుధాకర్ ను గంగారపు అజయ్ శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని వారందరూ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేబాల్క సుమన్ అక్రమఅరెస్టును నిరసిస్తూ...

| మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్క సుమన్ అరెస్టును నిరసిస్తూ, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి తో కలిసి హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు ప్రెస్ మీట్లో పాల్గొన్నారు

ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరుగుతున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల గొంతుకను అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా, ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు

ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు... ప్రజల పక్షాన నిలిచే గొంతులను అణచలేరు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం మరింత బలంగా కొనసాగుతుంది. అని అన్నారు

## ఫరూక్ నగర్ మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ నూతన కార్యవర్గం ఎన్నిక

| అధ్యక్షులుగా ఎంజాల రాజు ఏకగ్రీవం
| రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో



**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 3:**షాద్ నగర్ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి సన్నిధిలో ఫరూక్ నగర్ మండల ఐ ఫోకస్ సంక్షేమ సంఘం ఫోటో అండ్ వీడియో గ్రాఫి నూతన కార్యవర్గం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం గౌడ్, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ శేఖర్ గౌడ్, ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు రవి తేజ మరియు వాళ్ళ కార్యవర్గం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎంజాల రాజు, ఉపాధ్యక్షులుగా సిరాజ్, జగన్, ప్రధాన కార్యదర్శిగా జుట్టు అనిల్, కోశాధికారిగా బాలకృష్ణ యాదవ్, కుటుంబ భరోసా ఇంచార్జ్ గా గంగాధర్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ముంపు ప్రాంతాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 02,** 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఉండి జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సంబంధిత అధికారులకు సూచించారు.




బుధవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే ఏజెన్సీ మండలాలలోని గ్రామాలకు చేపట్టవలసిన మౌలిక సదుపాయాల గురించి డివిజనల్ లెవెల్ సమావేశం లో ఆయన పాల్గొని శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పునరావాస కేంద్రాల లో మంచినీరు సరిపడా ఆహారము మందులు అందుబాటులో ఉండాలని అన్నారు. వరదలు ఎక్కువైనప్పుడు రోడ్లమీద గ్రామాలకి వెళ్లే మార్గాలలో కెనాల్సు పొంగిపొర్లుతాయని, ప్రజలు వెళ్లకుండా పంచాయతీ సెక్రటరీలు పోలీస్ శాఖ వారు కాపలా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, మత్స్య శాఖ వారు బోట్లు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ సిబ్బంది 24 గంటలు గిరిజనులకు సేవ చేయాలని అన్నారు. గోదావరి వరదలు వస్తున్నప్పుడు రైతులు కరెంటు మోటార్లు ద్వారా పొలాలకు నీళ్లు సరఫరా చేయడానికి అమరుస్తారని వారికి కరెంటు మోటార్లు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలలో ముందస్తుగానే సంబంధిత అధికారులు పంచాయతీ సెక్రెటరీ ద్వారా గ్రామములో మైకుల ద్వారా ప్రచారం చేయించి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని అలాగే గోదావరి పరివాహక ప్రాంతాలైన లంక గ్రామాలలో ఉన్న ప్రజలను ముందస్తుగా జాగ్రత్తలు పాటించి వారికి ప్రాణ నష్టం మరియు పాడి పంటలు పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని, వరద ముంపునకు గురి అయ్యి రవాణా సౌకర్యం అందుబాటు లేని గ్రామాలలో డ్రోన్ సౌకర్యం ద్వారా ఆ ప్రాంత ప్రజలకు మంచినీరు మరియు ఆహార పొట్లాలు సరఫరా చేసే విధంగా సంబంధిత డ్రోన్ ఆపరేటర్లకు ఇప్పటినుండే శిక్షణ అందించాలని, ఇరిగేషన్ శాఖ, మత్స్యశాఖ అధికారులు వాగులు మరియు చెక్ డ్యాములు పొంగిపొర్లేటప్పుడు వరదలను అదుపు చేయడానికి తగినన్ని ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని అలాగే జెసిబి లు డీజిల్ జనరేటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని, గోదావరి వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి ముందస్తు చర్యలుగా రక్షక బృందాలను ముంపుకు గురి అయ్యే ప్రాంతాల సమీపంలో ఏర్పాట్లు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీసు ఎన్ డి ఆర్ ఎఫ్ డిడిఆర్ఎఫ్ సింగరేణి రెస్క్ టీం అగ్నిమాపక శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసే బోట్లు లైఫ్ జాకెట్లు రోడ్స్ చెట్లను తొలగించడానికి కావలసిన కట్టర్లను ఇతర రక్షణ సామాగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు అనేవి అనుకోని రావని అనుకోకుండా జరిగే ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే గుర్తించి ప్రజల ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ వచ్చే సమావేశానికి గోదావరి వరదలలో విధులు నిర్వహించే అధికారులు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి అరుణ్ కుమార్, ఎస్ డి సి ఆనంద్ కుమార్ మరియు డి ఎల్ పి ఓ సుధీర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్, ఏవో భగవాన్ రెడ్డి, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో రెండు ద్విచక్ర వాహనాలలలో 09.500 కేజీల గంజాయి పట్టివేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 03,** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఈఎస్ కే.తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ. సి హెచ్.హరి రావు మరియు సిబ్బంది కలిసి కూనవరం నుంచి భద్రాచలం వెళ్లే రోడ్డు నందు గల ఇసుక రీచ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చుచున్న రెండు వాహనాలను ఆపి తనిఖీ చేయగా మొదటి వాహనం యమహా ఎం టి 15 ( టిజి 03 సీ 2091)ని ఆపి తనిఖీ చేయగా దానిలో 04.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఎ 1) భానోత్ వీరేందర్ తండ్రి వీరన్న, నివాసం: మామిళ్ళగూడెం, ఖమ్మం జిల్లా, ఎ 2) గుత్తికొండ యశ్వంత్, తండ్రి రాము నివాసం: రమణ గుట్ట, ఖమ్మం జిల్లా లు సీలేరు నుండి ఖమ్మం జిల్లాకు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి రెండవ వాహనం హోండా షైన్ ( టీఎస్ 04 ఈ ఆర్ 2054 )ని ఆపి తనిఖీ చేయగా దానిలో 05.200 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఎ 3) షేక్ ఖాసీం తండ్రి మౌలాలి, నివాసం: లెనిన్ నగర్, ఖమ్మం జిల్లా, ఎ 4) షేక్ అమీర్ తండ్రి. మౌలాలి నివాసం: పాండురంగాపురం, ఖమ్మం జిల్లా లు సీలేరు నుండి ఖమ్మం జిల్లాకు తరలిస్తూ పట్టుబడినారు. ఈ మొత్తం రెండు వాహనాలలో లభ్యమైన 09.500 కేజీల ఎండు గంజాయిని, రెండు వాహనాలను మరియు రెండు సెల్ ఫోన్ (వీటి మొత్తం విలువ రూ.6,20,000) లను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించడమైనది. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, జమాల్ షరీఫ్, కానిస్టేబుల్స్ శివకుమార్, నాగరాజు, ప్రసన్న కుమార్, ఉపేందర్ లు పాల్గొన్నారు.

గమనిక: ఏదైనా గంజాయి మరియు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ తెలియజేశారు.?

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ, ఏం ఇ ఎఫ్, కన్వీనర్, కో కన్వీనర్ల ఎన్నిక

- గో ,టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా
- ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు




**సీకే న్యూస్ జూన్ 3 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఏలుకుర్తి గ్రామంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ,
కొలిపాక కరుణాకర్, కొలిపాక, కొమురయ్య, కొలిపాక రమేష్ మాదిగ, ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఏలుకుర్తి నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది.
అధ్యక్షులు, కొలిపాక పవన్ మాదిగ,
అధికార ప్రతినిధి , కనుకం అనిల్ మాదిగ,
ఉపాధ్యక్షులు,కొలిపాక అనిల్ మాదిగ,
ఉపాధ్యక్షులు ,కొలిపాక వికాస్ మాదిగ,
ప్రధాన కార్యదర్శి ,కొలిపాక రజినీకాంత్ మాదిగ,
ప్రధాన కార్యదర్శి ,కనుకం చంటి మాదిగ,ప్రచార కార్యదర్శి కొలిపాక కిరణ్ మాదిగ, కార్యదర్శి ,కొలిపాక సన్నీ మాదిగ,
సహాయ కార్యదర్శి , కొలిపాక హరీష్ మాదిగ,
మాదిగ ఎంప్లాయిస్ ఎం ఈ ఎఫ్ ఫెడరేషన్ కన్వీనర్ కో కన్వీనర్ల ఎన్నిక
కన్వీనర్ ,జోగు చిరంజీవి మాదిగ,
కో కన్వీనర్ ,కొలిపాక రమేష్ మాదిగ, లను ఎన్నుకోవడం మైనది.
కమిటీ మెంబర్స్
కనుకం క్రాంతి మాదిగ, మేడి రాములు మాదిగ, సంద్ర శేఖర్ మాదిగ, కనుకం రవి మాదిగ, కొలిపాక రాజు మాదిగ, కొలిపాక యాదగిరి మాదిగ, చిలుక కిరణ్ మాదిగ,
కొలిపాక రాజేష్ మాదిగ, కొలిపాక రమేష్ మాదిగ, కొలిపాక కొమురయ్య మాదిగ, కొలిపాక కరుణాకర్ మాదిగ, లను ఎన్నుకోవడం జరిగినది,

# చదువుకు సంకెళ్లు కలం పట్టాలన్న కళ నెరవేరాలన్న చదువుతోనే సాధ్యం

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్




**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 3:** రంగారెడ్డి జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థలో వెనకబడిన తరగతుల వర్గాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థులకు చదువు శాపంగా మారిందని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్అన్నారు.తాను మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడి పేద విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేస్తున్నాయి.కలం పట్టాలన్న
కళ నెరవేరాలన్న చదువుతోనే సాధ్యం అలాంటి తరుణంలో ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదే. గ్రామీణ పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి నుంచే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావుడి చేస్తున్నాయి పేద విద్యార్థులకు భారంగా మారిన ప్రైవేటు విద్య పాఠశాలల్లో చేరికలు పుస్తకాలతో సహా అన్నీ కొనాల్సిందే ఒక వైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించే లోపే వీలైనన్ని ఎక్కువగా అడ్మిషన్లు సేకరించాలనే లక్ష్యంతో ప్రయివేట్ యాజమాన్యాలు ఉన్నాయి అడ్మిషన్ టెస్ట్ల పేరుతో విద్యార్థులను చేర్చుకొనే కార్యక్రమం ప్రారంభించారు జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇప్పటి నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఆర్థిక వనరులను సమకూర్చే విషయంలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారు.పాఠశాలల విద్యార్థులకు అవసరమయ్యే వివిధ రకాలైన స్కూలుకు సంబంధించిన మెటీరియల్ ధరలు చుక్కలనంటుతున్నాయి. అనేక చోట్ల పాఠశాలల్లో పుస్తకాలతో సహా విద్యార్థి ధరించే యూనిఫాం, బూట్లు, బెల్టుపై తమ పాఠశాల పేరే ఉండాలనే నిబంధన ఉండటంతో తల్లిదండ్రులు ధరలు ఎక్కువైనా కొనక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. కుటుంబంలో ఇద్దరు పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉన్న చోట రూ.15 వేల నుంచి 20 వేల వరకు కేవలం స్కూల్ మెటీరియల్ కొనుగోలుకే వెచ్చించాల్సి
వస్తుందని ప్రైవేటు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాజమాన్యాల వైఖరితో మధ్యతరగతి వర్గాల ప్రజల పై తీవ్ర భారం పడుతోంది ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలోనూ పూర్తి ఉచిత బోధన లభిస్తున్నప్పటి కీ చదువులో నాణ్యత ఉండదనే భావనతో అత్యధిక మంది అష్టకష్టాలు పడి తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలోనే చేర్పిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల అవసరాన్ని అవకాశంగా మలుచుకుంటున్న కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిన అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వ పరంగా ఎలాంటి నియమ నిబంధనలు లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ ఇష్ట అనుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు.ఆంగ్ల మాధ్యమంలో ఎల్కేజీ అభ్యసించే విద్యార్థికి సంవత్సరానికి కనీసం రూ.15,000/- వేలు వసూలు చేస్తుండగా ప్రైమరీ తరగతుల స్కాలర్కు రూ. 20 వేల నుంచి 30,000/- వేలు వసూలు చేస్తున్నారు. దీంతో పాటు 2 నుండి 5, వేల రూపాయలు అడ్మిషన్ ఫీజు సైతం వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారు. దీంతో పాటు కొన్ని పాఠశాలల్లో నోటు పుస్తకాలు, టెక్స్ట్ బుక్కులు, యూనిఫాంలు,టీషర్ట్లు అమ్ముతున్నారు.వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు ఉండగా చాలా వాటికి ఆటస్థలం లేకపోవడం తో విద్యార్థిని విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను కోల్పోవడంతో పాటుగా వారి యొక్క మానసిక ఉల్లాసాని కూడా నశించి వేస్తున్నాయి
రెండు మూడంతస్థుల్లో పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను ప్లే స్కూళ్ల పేరిట పాఠశాలలు నిర్వహిస్తూ ప్రీ ప్రైమరి తరగతుల విద్యార్థులకు ఇరుకు గదిలో ఆట వస్తువులు ఏర్పాటు చేసి బంధిస్తున్నారు.2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కానుండగా ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు అమలయ్యే విధంగా చర్యలు చేపట్టవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉంది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చుకుంది ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు మరియు ఉపాధ్యాయుల అర్హత 25% ఉచిత విద్య ఫీజుల నియంత్రణ
విద్యార్థిని విద్యార్థుల యొక్క మౌలిక వసతులను భద్రతా సౌకర్యాలు పుస్తకాలు మరియు యూనిఫామ్
మొదలగు వాటిపైన ప్రభుత్వం తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు విద్యాసంస్థల పైన కఠినమైన చర్యలను తీసుకొని ఆ యొక్క విద్యాసంస్థ గుర్తింపును రద్దు చేయవలసిందిగా కోరుతున్నాము.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరిని ఉపాధి హామీ పథకంలో చేర్చాలి

జోగు పిచ్చి రెడ్డి ఫౌండేషన్ కోశాధికారి ఉపసర్పంచ్ జోగు అరవిందరెడ్డి



**గరిడేపల్లి సికేన్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన గ్రామీణ యువతీ, యువకులను జాబ్ కార్డు ల్లో పేర్లు నమోదు చేయాలని పొనుగోడు గ్రామఉప సర్పంచ్ జోగు అరవిందరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. 18 స0వత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి కుటుంబ0లో ఉన్నారని వారిని జాబ్ కార్డుల్లో చేర్పించి, కొత్త వారికి ప్రభుత్వం జాబ్ కార్డు మంజూరు చేయాలని కోరారు. దీని ద్వారా యువతీ, యువకులకు ఆర్థిక సంవత్సరంలో హామీ తో కూడిన వేతన ఉపాధి లభిస్తుంది. జాబ్ కార్డు కొరకు 18 ఏళ్ళు నిండిన గ్రామీణ ప్రాంతంలో నివసించే పౌరులు ఎవరైనా దీనికి అర్హులన్నారు.జాబ్ కార్డు కొరకు 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో జాబ్ కార్డు జారీ చేశా అవకాశం ప్రభుత్వం కల్పించిందని, దరఖాస్తు చేసుకోవడానికి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించాలని, లేదా ఏ పీ ఓకు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫ్యామిలీ జాబ్ కార్డ్ జీరాక్స్, బ్యాంక్ అకౌంట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాల్సి ఉంటుంది. ఈ జాబ్ కార్డు వివరాలను ఆన్లైన్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ నేడు గ్రామాల్లో జాబ్ కార్డు తల్లిదండ్రులుమాత్రమే ఉండి 18 సంవత్సరాలు నిండిన పిల్లలు జాబ్ కార్డ్ ఎక్కించే పరిస్థితి కనిపించడం లేదు. దీనిపై అడిగితే గ్రామాల్లో సరైన సమాధానం ఇచ్చేవారు లేక, చాలా మంది ఉపాధి హామీ పనికి దూరంగా ఉండడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జాబ్ కార్డులో పేర్ల నమోదు కోసం గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించి అర్హులైన వారందరినీ జాబ్ కార్డులలో పేర్లు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## వృధా అవుతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల కేంద్రంలోని గుండాల మిట్టసూర్యాపేట క్రాస్ రోడ్లో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ అయ్యి మెయిన్ రోడ్ మీదగా నీళ్లు వెళ్లడం జరిగింది
ప్రజలకు తాగునీరు అందించాల్సిన మిషన్ భగీరథ అధికారులు తక్షణమే స్పందించి నీటిని అరికట్టాలనిమిషన్ భగీరథ పైప్లైన్ లీక్ అవడంతో భారీగా నీరు వృధా అవుతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు

# ఒంటరైన చిన్నారికి మేఘన అభయహస్తం



**సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా :**అవ్వ, తాత, తల్లి, తండ్రిని కోల్పోయిన చిన్నారికి అండగా నిలిచిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక (ముదిరాజ్) దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది.

రేణుకకు తల్లిదండ్రులు గతంలోనే మరణించగా, భర్త కూడా లేడు. తనకు ఉన్న ఏకైక ఆధారం కుమార్తె భవ్యశ్రీ. తాను అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, కుమార్తెను ఎంతో ప్రేమగా పెంచుతూ ఐదో తరగతి వరకు చదివించింది. గత కొంతకాలంగా ఆరోగ్యం సహకరించక ఇంటికే పరిమితమైంది.

మంగళవారం రాత్రి ఆమె ఆరోగ్య పరిస్థితి అకస్మాత్తుగా విషమించడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. అనంతరం బంధువులు మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు.

తల్లి మృతితో ఒంటరిగా మిగిలిపోయిన చిన్నారి భవ్యశ్రీ రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. రేణుక అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా కుటుంబానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో గ్రామస్తులు చందాలు సేకరించి దహన సంస్కారాలకు సహకరించారు.

ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్ర మనోవేదనకు గురై, తక్షణ సహాయంగా రూ.5,000 అందజేశారు. అంతేకాకుండా చిన్నారి భవ్యశ్రీ చదువు, భవిష్యత్తు, సంక్షేమ బాధ్యతలను తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు.

"అధైర్యపడవద్దు.. నీకు నేను అండగా ఉంటాను" అంటూ చిన్నారికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే స్పందనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ద

# ఆరోగ్యకర జీవనానికి సైక్లింగ్ తప్పనిసరి

- స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి
- జూన్ 7న గచ్చిబౌలి స్టేడియం'ఫిట్ ఇండియా--సండేస్ ఆన్ సైకిల్' పోస్టర్ ఆవిష్కరణ



**సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్:** ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలి, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు క్రీడా కార్యక్రమాల్లో భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) ఆధ్వర్యంలో జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో 'ఫిట్ ఇండియా--సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు.

జూన్ 7న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న'ఫిట్ ఇండియా--సండేస్ ఆన్ సైకిల్' పోస్టర్

రూపొందించిన పోస్టర్‌ను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి ఎల్బీ స్టేడియం లోని తన కార్యాలయంలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒకరోజు సైకిల్‌ను వినియోగించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

సైక్లింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలుచేయడంతో పాటు పర్యావరణ హిత రవాణా విధానమని ఆయన పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు, సుస్థిర జీవనశైలిని ప్రోత్సహించడంలో సైక్లింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

'ఫిట్‌నెస్ కి డోస్ -- ఆధా గంటా= రోజ్' అనే నినాదంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సాధారణ ప్రజల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్, చురుకైన జీవన విధానంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు

విద్యార్థులు, క్రీడాకారులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా సామాజిక అనుబంధాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు . శాట్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనిబాలా దేవి మాట్లాడుతూ, గచ్చిబౌలి స్టేడియం ప్రధాన ద్వారం నుంచి ప్రారంభమయ్యే సైక్లింగ్ ర్యాలీ ఐఐఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, పిస్తా హౌస్ జంక్షన్, బిట్స్, కేబుల్ బ్రిడ్జ, మాదాపూర్, భారతీయ విద్యాభవన్ సెంటర్ రోడ్, బయోడైవర్సిటీ రోడ్ మీదుగా ప్రయాణించి తిరిగి గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంటుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది సైక్లిస్టులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తరఫున జ్ఞాపిక పతకాలు, ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు) అందజేయనున్నట్లు వెల్లడించారు.

ప్రజలు, యువత, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాట్స్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు అనిత,సుజాత,రవీందర్, రవితేజ, శ్రీనివాస్ అశోక్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి కీర్తన, కార్తీక్ లను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్





**తల్లాడ /జూన్ /3/లిసీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

అన్నారుగూడెం గ్రామం లో తాళ్ల గంగరాజు (లేటు) లూర్దు మేరీ దంపతుల కుమార్తె కీర్తన కుమారుడు కార్తీక్ ల ఓనిలో పంచ కట్టు వేడుక బుధవారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు

### దుగ్గిన్ని రావమ్మకు నివాళులర్పించిన డాక్టర్ మట్టా దయానంద్

అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కినేని గోపయ్య మాతృమూర్తి రావమ్మ ఇటీవల మరణించారు. బుధవారం అన్నారు గూడెం గ్రామంలో ఆమె దశదినకర్మను నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద హాజరై నివాళు లర్పించారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

### ఇందిరమ్మ గృహాల సందర్శించిన డాక్టర్ మట్టా దయానంద్

అన్నారుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలను బుధవారం డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్నిందిరమ్మ గృహాలను అన్నారుగూడెం గ్రామానికి అందిస్తామని హామీ ఇచ్చారు. పేదల సొంతింటి కలలు నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా దయానంద్ అన్నారు. నూతనందిరమ్మ గృహాలను దయానంద్ సందర్శించిన సందర్భంగా లబ్ధిదారుల మహిళలు ఎంతగానో సంతోషపడ్డారు.

ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు డాక్టర్ మట్టా దయానంద్ ను శాలవాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మీరెడ్డి, జక్కంపూడి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, అన్నారుగూడెం మాజీ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, దీవెల కృష్ణయ్య వెంకటగిరి సర్పంచ్ వెంకటేశ్వరరావు, గణేశుల రవి తెలగారం సర్పంచ్ కాళోజి, శీలం కోటిరెడ్డి, జూనియర్ కేవీ రాయల రాము, గోపాలపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకటి, పెద్ద తిరుమలయ్య,తల్లాడ మండలం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వారాల అజై అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట వెంకటేశ్వర్లు గోవింద్ నరసయ్య, కిసింది, గొడ్ల కృష్ణ , ముఠా సభ్యులు,వార్డు నెంబర్ దావీదు, వెల్లంకి వెంకటయ్య, యుత్ కాంగ్రెస్ నాయకులు విజయ్,రంగా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# సమాజ శ్రేయస్సు కోసం సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయం.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- కల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవజాత శిశువుల సంరక్షణకు ఆధునిక పరికరాల ఏర్పాటు
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎస్ఎన్‌సీయూకు 9 లక్షల విలువైన వైద్య పరికరాలు అందజేత
- పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయి
- ఆసుపత్రి అభివృద్ధికి మరింత సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన కల్లా ఫౌండేషన్‌కు అభినందనలు

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**

సమాజ శ్రేయస్సు కోసం సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రశంసించారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రం (ఎస్ఎన్‌సీయూ)లో ఏర్పాటు చేసిన 9 లక్షల విలువైన వివిధ ఆధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తన కుటుంబ పరిధిని దాటి సమాజ శ్రేయస్సు కోసం సేవా దృక్పథంతో ముందుకు వచ్చే సంస్థలు, వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ప్రజలకు ఉపయోగ పడే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాలను అందించడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి, వైద్య సేవల విస్తరణకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో అవసరమైన రంగాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశుసంరక్షణ కేంద్రానికి అందించిన ఆధునిక పరికరాలు అనేక మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చిన్నారుల చికిత్సకు ఉపయోగపడతాయని చెప్పారు. నవజాత శిశువులకు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో దోహదపడతాయని, ఆసుపత్రిలో చికిత్స నాణ్యత మరింత మెరుగుపడుతుందని తెలిపారు.

కల్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహకారం కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, కల్లా ఫౌండేషన్ చైర్మన్ పాపారావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వల్లభనేని రామారావు, ప్రతినిధులు పసుమర్తి రంగా రావు, సాంబశివ రావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండ గ్రామ ప్రజలకు శుభవార్త.

డిపో మేనేజర్ కి ధన్యవాదాలు.




**సి కె న్యూస్ వలిగొండ ప్రతినిధి బాలరాజు జూన్ 3.**

వేములకొండ గ్రామ ప్రజలకు ఎన్నో రోజుల కోరిక నెరవేరింది వేములకొండ నుండి రామన్నపేట వరకు కొత్త బస్సు ఈరోజు ఘనంగా ప్రారంభమైంది ఈ బస్సు సౌకర్యం ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ డిపో మేనేజర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇకపై విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారులు మరియు గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్.ఏర్పుల వెంకటేశం. గారు ఉప సర్పంచ్.అంబటి సాయికుమార్. గారు (లక్ష్మాపురం) (నూతన సర్పంచ్) మరియు (మాజీ సర్పంచ్) వార్డ్ మెంబర్స్.ఇంజమూరి శ్రీను. బత్తుల సువర్ణ..మాడుగుల స్వర్ణలత..ఏర్పుల యాదగిరి. మరియు గ్రామ పెద్దలు.పులిపల్పుల రాములు..ఎస్కే రసూల్..గణబోయిన నరసింహ. ఆకుల మల్లేశం. కేసిరెడ్డి జనార్ధన్ రెడ్డి. గుండు నరసింహ..అంబటి మోహన్. ఇంజబూరి అంజనేయులు. యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు బస్సు ప్రారంభోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించి అందరూ హర్షం వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులకు వేములకొండ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

# పంట అవశేషాలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు

- వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి..... రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆయిల్ పామ్, ఉద్యాన పంటలే రైతుల భవిష్యత్‌కు భరోసా
- ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
- ఖరీఫ్ సాగు ప్రణాళికపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**
వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం తో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత వాతావరణ శాఖతో పాటు పలు అంతర్జాతీయ వాతావరణ సంస్థలు ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు.

జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న డెడ్ స్టోరేజ్ నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని, పచ్చి రొట్టె విత్తనాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

తక్కువ నీటి అవసరమయ్యే పంటలను రైతులు సాగు చేయాలని సూచించిన మంత్రి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.

రైతులు సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల కొనుగోళ్లను కూడా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, మార్కెటింగ్ పరంగా పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. దేశం లోని అనేక రాష్ట్రాలు మొక్కజొన్న, జొన్న, పొద్దు తిరుగుడు, సోయాబీన్ వంటి పంటలను కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు, సోయాబీన్‌తో పాటు 65 లక్షల టన్నుల వరిని కొనుగోలు చేసిందన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం జరగడానికి డీజిల్ కొరత, బంగ్లాదేశ్ పరిస్థితుల కారణంగా గన్నీ బ్యాగుల సరఫరాలో అంతరాయం, పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత, లోడింగ్-అన్‌లోడింగ్ సమస్యలు వంటి పలు కారణాలు ఉన్నాయని వివరించారు.

కేంద్ర ప్రభుత్వం గిడ్డంగుల సామర్థ్యాలను పెంచకపోవడం, పాత నిల్వల సమస్యలు కూడా ప్రభావం చూపాయని తెలిపారు. అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను కాపాడటంలో తెలంగాణ ప్రభుత్వం విజయవంతమైందన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేశం ఇప్పటికీ వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయల కోసం విదేశాలపై ఆధార పడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు ఫ్యాక్టరీ ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగును విస్తరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.

ప్రపంచ మార్కెట్ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. దేశంలో పత్తి సాగు పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతులు చేయడం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు. అలాగే ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల దేశీయ రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. దిగుమతి సుంకాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందన లేదన్నారు.

పురుగుమందుల అధిక వినియోగం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మాత్రమే ప్రపంచ మార్కెట్లలో పోటీ పడగలమన్నారు. రైతులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులు, నానో యూరియా వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

రామగుండం ఎరువుల కర్మాగారం తరచూ ఉత్పత్తి నిలిపివేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

ఖమ్మం జిల్లా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు.

జిల్లాలో అనేకసార్లు అవగాహన కల్పించినప్పటికీ కొంతమంది రైతులు వరి కొయ్యలు, పంట అవశేషాలను కాల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పక్కనే ఉన్న పంటలు, తోటలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం, సాగునీటి నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో పని చేయాలి ...



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లి
- ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి
- పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించాలి
- సాగునీటి లభ్యతపై రైతులకు ముందస్తు సమాచారం అందించాలి
- వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ శాఖలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం**
జిల్లాలో వ్యవసాయం, సాగునీటి నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బుధవారం ఇరిగేషన్, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నానో యూరియా ప్లస్ వినియోగంపై రైతుల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

వరి కోతల అనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా పంట అవశేషాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల అవి అదుపు తప్పి చెట్లు, పక్కనే ఉన్న పంటలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తదితర ఆస్తులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని, ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులను పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్, కూరగాయలు, తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు పంట మార్పిడి విధానం, యూరియా వినియోగాన్ని తగ్గించే పద్ధతులపై క్రమం తప్పకుండా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

గ్రామాల వారీగా బోర్‌వెల్ ఆధారంగా సాగు చేసే రైతులు, కాలువలపై ఆధారపడి, బోర్ల ద్వారా సాగు చేసే రైతులు, చివరి ఆయకట్టు రైతులను ముందుగానే గుర్తించాలని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో వీరు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున బోర్‌వెల్ ఆధారంగా వరి సాగు చేయడం రైతులకు లాభసాటిగా ఉండదని పేర్కొన్నారు.

చివరి ఆయకట్టు ప్రాంతాల రైతులను ప్రత్యేకంగా మ్యాపింగ్ చేసి స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల భాగస్వామ్యంతో ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

అనంతరం సాగునీటి సరఫరా, తదితర అంశాలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సాగునీటి లభ్యతపై రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ, హార్టికల్చర్, ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ.

**పాల్గొన్న నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త సాడి.శ్యాంప్రసాద్ రెడ్డి**



**ఇచ్ఛాపురం సి కె న్యూస్ ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీకార్యాలయంలోనియోజకవర్గ సమన్వయకర్త సాడి.శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు"కార్యక్రమాల పోస్టర్ నియోజకవర్గముఖ్యనాయకులు సమక్షంలోఘనంగా విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న ఈకూటమి ప్రభుత్వంపైప్రజావ్యతిరేకతకు నిదర్శనంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జూన్4వ తేదీన ఇచ్ఛాపురం మండలం,పట్టణ వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుమండలకేంద్రంలోకవిటి,కంచిలి,సోంపేటమండల నాయకులు,కార్యకర్తలు ఆయా మండల కేంద్రాల్లో నిరసనకార్యక్రమం చేయాలని నిర్ణయించారు. జూన్8,9తేదీల్లో నియోజకవర్గంలోని తటస్థులైన మేధావులు, సాధారణ పౌరులు మీడియా వారితో కలిసి టౌన్ హాల్లో సమావేశం కంచిలి మండల కేంద్రంలో నిర్వహించాలని, అలాగే జూన్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ముఖ్య కార్యాలయం నుండి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు.నరేంద్ర, ఇచ్ఛాపురం,కంచిలిఎంపీపీలు బోర.పుష్ప,పైల.దేవదాసు రెడ్డి,సోంపేట జడ్పిటిసి తడక.యశోద, శ్రీకాకుళం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉలాల. భారతీదివ్య,ఇచ్ఛాపురం మున్సిపల్ మాజీచైర్ పర్సన్ పిలక.రాజ్యలక్ష్మి,కంచిలి జడ్పిటిసిప్రతినిధి ఇప్పిలి. కృష్ణారావు,తడక.జోగారావు, నియోజకవర్గ పోలింగ్ బూత్ కన్వీనర్ సాలిని.గాంధీ,మాజీ జడ్పిటిసిదక్కత.నూకయ్య రెడ్డి,సల్ల.దేవరాజు,ఇచ్ఛాపురం మండలపార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,పట్టణపార్టీఅధ్యక్షులు,బలివాడి.ప్రకాశరావు పట్నాయక్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన గుళికలు తయారీ పై రైతులకు అవగాహన



**కవిటి సి కె న్యూస్ ప్రతినిధి** మండలంలో బెలగాం గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తన గుళికలు తయారీపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు నష్టపోకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఈ విత్తన గుళికలు సాగును ప్రోత్సహించేందుకు బెలగం గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ, రైతుల సమక్షంలో ఈవిత్తన గుళికలు తయారీ విధానం, ఉపయోగాలు వివరించడం జరిగిందని డిఎంఎంటి తులసయ్య పేర్కొన్నారు. ఈ విదానం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని,భూమిలో స్థిరకార్బానం పెరిగి మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయని వివరించారు. నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది భూసారంపెరగడంతోపాటుపంటలు దిగుబడి పెరుగుతుంది. అలానే ఈ విత్తన గుళికలు వినియోగం వల్ల చీడపీడల నుంచి విత్తన రక్షణ పొందడమే కాకుండా నేలలొ తేమశాతం నిలిచి జీవవైవిద్యం పెరుగుతుందని వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలొప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ని కాపాడుకుందాం...


**చోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కామిరెడ్డి పాత్రు నాయుడు...**






**చోడవరం సి కె న్యూస్ ప్రతినిధి 3:** నాటి కాంగ్రెస్ పాలకుల హయాంలో దిన దిన అభివృద్ధి చెందుతూ లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి మన ప్రాంతానికి వలసలు తీసుకొచ్చినటువంటి చక్కెర కర్మాగారం నేడు వెలవెల పోతూ రాష్ట్రానికి తలమానికైనటువంటి కర్మగారం నేడు నిరుపమానమై నాయకురా పరాకాష్టకు బలైపోతూ ఉపాధి కాదు కదా కష్టపడిన కష్టాన్ని రైతుల రక్తాన్ని దోచేటటువంటి రాబందుల రాక్షస పాలన పారద్రోలి మన కర్మాగారం రక్షించుకొనుటకై రైతులు కార్మికులు నడుము కట్టి కలిసికట్టుగా కదిలి రావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ చోడవరం నియోజవర్గం ఇంచార్జ్ కామిరెడ్డి పాత్రునాయుడు..

# రిలీజ్‌కి ముందే వన్ మిలియన్ క్లబ్‌లోకి..



భారీ అంచనాలతో రానున్న 'పెద్ది' విడుదలకు ముందే రికార్డులు నెలకొల్పుతోంది. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే విడుదలైంది. అక్కడ ప్రీ బుకింగ్స్ ఓపెన్ కాగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వన్ మిలియన్ క్లబ్‌లోకి చేరింది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను చేరుకుని రికార్డు సృష్టించింది. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత ప్రీమియర్స్‌లోనే చరణ్‌కు ఇదే వన్ మిలియన్ మార్క్ సినిమాగా తెలుస్తోంది. మరోవైపు చిత్రబృందం ప్రచార జోరు రెామ్‌చరణ్ఎంచింది. తాజాగా బుచ్చిబాబు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. చరణ్ ఎంతో కష్టపడ్డారన్నారు. పెద్ది అందరి గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతాడని చెప్పారు. అందుకు కారణం రామ్‌చరణ్ ఆ పాత్రలో ఒదిగిపోయిన విధానమేనన్నారు. కుస్తీ సన్నివేశాల్లో దెబ్బలు తగిలినా లెక్క చేయకుండా నటించారని ప్రశంసించారు. కంటికి గాయం అయినప్పుడు చిరంజీవి ఏమంటారోనని తనకు భయమేసిందని చెప్పారు. చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో జగపతిబాబు, శివరాజ్‌కుమార్ కీలకపాత్రలు పోషించారు.

## ఫోటో స్టార్!




# రణ్‌వీర్‌పై 'నిషేధం' ఎత్తివేత

కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన రణ్‌వీర్ సింగ్ 'డాన్-3' అంశం ఓ కొలిక్కి రానుంది. ఆయనపై విధించిన నాన్ కో-ఆపరేషన్ ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్టు 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్' బుధవారం వెల్లడించింది. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు బీఎన్ తివారీ ఓ ప్రకటనను విడుదల చేశారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. రణ్‌వీర్ 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ'కి లీగల్ నోటీసులు పంపిన అనంతరం ప్రెస్‌మీట్ నిర్వహించిన సంస్థ నిషేధాన్ని తొలగిస్తున్నట్టు తెలిపింది. ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్ మేకర్ అశోక్ పండిట్ ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నిషేధాన్ని ఉపసంహరించుకోవాలని రణ్‌వీర్ కోరినట్టు తెలిపారు. ఈ అంశంపై చిత్రబృందంతో చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని తాము రణ్‌వీర్‌ను విజ్ఞప్తి చేసినట్లు అశోక్ చెప్పారు. ఇండస్ట్రీలో ఎవరిపైనా నిషేధం విధించే హక్కు తమకు లేదని స్పష్టం చేశారు. దీనిపై రణ్‌వీర్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## బ్యాన్‌పై రణ్‌వీర్ యాక్షన్

అంతకుముందు.. తనపై నిషేధం విధించిన ఎఫ్‌డబ్ల్యూఐసీఈ సంస్థకు మంగళవారం రణ్‌వీర్ లీగల్ నోటీసులు పంపారు. మరోవైపు తమకు నోటీసులు అందినట్టు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్ మేకర్ అశోక్ పండిట్ ధ్రువీకరిస్తూ.. ముంబయిలో ప్రెస్‌మీట్ నిర్వహించి ఈమేరకు తమ అభిప్రాయం వెల్లడించారు. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించాలనుకున్న 'డాన్-3' సినిమా నుంచి రణ్‌వీర్ మధ్యలో వైదొలిగారు. ఈ క్రమంలో.. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకూ ఆయనతో కలిసి పని చేయవద్దని ఆదేశిస్తూ ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై నటుడి టీమ్ స్పందిస్తూ.. ఆయనకు వృత్తిపై అపారమైన గౌరవం ఉందని తెలిపింది. సినిమా హిట్ కావాలని కోరుకుంటారని అందుకే ఈ వివాదంపై మౌనంగా ఉంటున్నారని వెల్లడించింది.






# డ్యాన్స్‌మాస్టర్‌కు తీవ్రగాయాలు

డ్యాన్స్ మాస్టర్ పండుకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని లొడగలవానిపాలెం వద్ద మంగళవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. అనకాపల్లి ప్రాంతానికి చెందిన బాలు రైడర్స్ అనే డాన్స్ గ్రూప్ భీమిలి మండలంలో మంగళవారం రాత్రి ఓ ఈవెంట్ పూర్తిచేసుకుని వస్తుండగా విశాఖ జిల్లా ఆనందపురం మండలం లొడగలవాని పాలెంవద్దకు వచ్చేసరికి కారులో ప్రయాణిస్తున్న మహిళకు వాంతులు కావడంతో వాహనంలో ఉన్న వ్యక్తులు రోడ్డుపైకి దిగారు. ఈ నేపథ్యంలో కోళ్ల లోడుతో వస్తున్న వాహనం ఒక్కసారిగా వెనుకనుంచి కారును ఢీ కొట్టింది. దీంతో కారు వెనకాల భాగంలో నిలబడిన పండు మాస్టర్‌తో పాటు లిఖిత ప్రియ, హారిక అనే మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మరో కారులో పండు మాస్టర్ని విశాఖ నగరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. స్థానికుల సమాచారంతో అక్కడ చేరుకున్న హైవే సిబ్బంది ఆనందపురం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదంలో పండు మాస్టర్ రెండు కాళ్లకు బలంగా గాయాలు అయినట్లు తోటి ప్రయాణికులు చెప్తున్నారు. ఆనందపురం సిఐ వాసు నాయుడు ప్రమాద తీరుపై ఆరా తీస్తున్నారు. బొలెరో వాహనం డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

# ఇరుముడితో కంబ్యాక్ ప్రామిస్



మాస్ మహారాజ రవితేజ హీరోగా ప్రియాభవాని శంకర్ హీరోయిన్‌గా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న చిత్రమే "ఇరుముడి". మొదటినుంచీ మంచి బజ్‌ని సొంతం చేసుకున్న చిత్రంనుంచి మేకర్స్ ఫస్ట్ గ్లింప్స్‌ని వదిలారు.

గ్లింప్స్ చూసిన తర్వాత మాత్రం ఆడియెన్స్‌కి, ఫ్యాన్స్‌కి అసలు గత కొన్నాళ్ల నుంచి మిస్సవుతున్న అప్పటి రవితేజ ఇతను కదా అనే రీతిలో ఇందులో దర్శకుడు శివ నిర్వాణ ప్రెజెంట్ చేయడం బాగుంది. తన కూతురుతో డిజైన్ చేసిన బ్యూటిఫుల్ సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలిచేలా కనిపిస్తున్నాయి. అంతేకాకుండా ఆ గ్రామీణ నేపథ్యంలో చూపించిన సన్నివేశాలు చాలా సహజంగా ఒకప్పుడు రవితేజ సినిమాల్లో కనిపించే సహజత్వాన్ని మళ్లీ తీసుకొచ్చాయని చెప్పవచ్చు.

వారి కెమిస్ట్రీ మధ్యలో రవితేజపై మరో స్ట్రాంగ్ ఎమోషన్ చివరిలో అయ్యప్ప స్వామి మాల అంశాలతో ముగించిన గ్లింప్స్ రవితేజకి స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చేలా కనిపిస్తుంది. ఇక ఇందులో జీవి ప్రకాష్ కుమార్ స్కోర్ కూడా డీసెంట్‌గా ఉంది. సో ఓవరాల్‌గా రవితేజ, మైత్రి మూవీ మేకర్స్ కాంబినేషన్ నుంచి ఆగస్టులో సాలిడ్ హిట్ ప్రామిస్‌ని అయితే చేసేశారని అనుకోవచ్చు.

# మరో కథ రెడీ అవుతోందా?

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం-47'ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్‌తో కలిసి చేయనున్న మల్టీస్టారర్ సినిమాకి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇది జులై లేదా ఆగస్టులో పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇవింకా పూర్తి కాకముందే తన తదుపరి చిత్రానికి సంబంధించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. వెంకీ కోసం 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ ఓ కథని సిద్ధం చేసే పనిలో ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే దీనిపై నిర్మాత సురేశ్‌బాబుతో ఓ దశ చర్చలు జరిగినట్టు సమాచారం. పూర్తి స్క్రిప్ట్ సిద్ధమయ్యాక వెంకటేశ్‌కి వినిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాతే దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశముంది. ఇక ప్రస్తుతం చిరంజీవితో వశిష్ఠ తెరకెక్కించిన 'విశ్వంభర' నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఇది ఈ ఏడాదే తెరపైకి వచ్చే అవకాశముంది.





# దశాబ్దం తర్వాతా అదే మజా!

బాలీవుడ్ కామెడీ చరిత్రలో కొన్ని సీన్లు చిరకాలం గుర్తుండిపోతాయి. సజీద్ నాడియాడ్‌వాలా నిర్మించిన హౌస్‌ఫుల్-3, ఫుల్ కామెడీ ఎంటర్‌టెయినర్‌గా విజయం సాధించింది. ఆ చిత్రానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా, అక్షయ్ కుమార్ నటించిన "అశోక్ ఫిట్‌నెస్" సీన్ మళ్లీ అభిమానుల చర్చలో నిలిచింది.

హౌస్‌ఫుల్-3 అపార్థాలు మరియు అంతులేని గందరగోళంపై ఆధారపడింది. భోజనం బల్ల దగ్గర జరిగే ఈ సన్నివేశం ఒక సాధారణ సంభాషణతో మొదలవుతుంది, కానీ అది పూర్తి అర్థంలేని విషయంగా మారిపోతుంది. పరస్పర అపార్థాల పరంపర ప్రతి క్షణం మరింత హాస్యాస్పదంగా తయారవుతుంది. ఇందులో అద్భుతమైన విషయం ఏమిటంటే -అర్థమేలేని విషయాన్ని పాత్రలన్నీ అత్యంత సీరియస్‌గా తీసుకుంటాయి. అందుకే ఇది ఇంత నవ్వు తెప్పిస్తుంది. కామెడీ చాలావరకు టైమింగ్‌పై ఆధారపడుతుంది.

అక్షయ్‌కుమార్ లాగా ఆ కళను నిరంతరంగా పరిపూర్ణంగా పండించిన బాలీవుడ్ నటులు చాలా తక్కువ. అశోక్ ఫిట్‌నెస్ సీన్ పనిచేయడానికి కారణం అక్షయ్ జోక్‌ను జోక్‌గా చూడకపోవడమే. అతను ప్రతి డైలాగ్‌ను పూర్తి నిజాయితీతో చెప్తాడు. దాంతో అసంబద్ధత సహజంగానే బయటకు వస్తుంది. ప్రేక్షకులు కేవలం మాటలకు నవ్వలేదు, పెరుగుతున్న అయోమయానికి అందరూ చూపించే విభ్రాంతికరమైన ప్రతిస్పందనలకు నవ్వారు.